# 4

# స్తుతిని వ్యక్తపరచే రెండు విధానాలు

నేను బాలునిగా ఉన్నప్పుడు, ఆదివారం ఉదయం జరిగే సంఘ కూడిక వారంలోని అతి పెద్ద సాంస్కృతిక సంఘటనగా ఉండేది. ప్రతి రోజూ సూర్యోదయంనుండి సూర్యాస్తమయంవరకు ఎక్కువమంది సభ్యులు వారి పొలాల్లో పనిచేస్తుండేవారు. ఆ కాలంలో, ఆ ప్రదేశాల్లో ప్రయివేటు టెలిఫోనులు సాధారణంగా ఉండేవి కావు. కాబట్టి కమ్యూనిటికి సంబంధించిన వార్తలు వారపు ఆరాధనా కూడికల్లో తెలిసికొనేవారు. ఆవరణలో ఉన్న పెద్ద చెట్టు క్రింద పురుషులందరూ కూడుతారు. స్త్రీలు లోపలకు వెళ్లి ఆరాధన సమయమయ్యేవరకు ఒకరితో ఒకరు మాట్లాడుకుంటారు. ఆరాధనకొరకు నియమింపబడిన సమయం ఆసన్నమైనప్పుడు, పాటలు నడిపించే సోదరుడు ఒక పాట పేరు చెప్పి, లోపల ఉన్నవారితో పాడనారంభిస్తాడు. అప్పుడు వెలుపలనున్న పురుషులు ఆరాధన కార్యక్రమంకొరకు వచ్చి తమకు ఉన్న స్థలాల్లో కూర్చుంటారు.

వారు “లోపలికి వచ్చేలా పాడే” అలవాటు, దానితోపాటు, ప్రసంగం సమయంలో ఎక్కువ భాగాన్ని తరచుగా తీసికొంటుందన్న వాస్తవం, నిజమైన ఆరాధనకు ఆ పాట పాడడం, “ఆరంభ ప్రార్థన” అనేది ఆరాధనకు పీఠికగా భావించబడ్డాయి. ఉద్దేశపూర్వకంగా కాకున్నా ఈలాటి భావన సువార్తికులచే పోషింపబడింది. తాను పనిచేస్తున్న స్థానిక సంఘంలో ప్రసంగించ వచ్చిన సువార్తికుని గూర్చి Robert Webber తెలిపాడు. ఆరాధన ప్రారంభించక ముందు వచ్చిన గెస్టు స్పీకర్, అతనితో “ఈ రోజు నేను చెప్పవలసింది చాలా ఉంది పీఠికగా చేయవలసినవి త్వరగా కానివ్వండి” అని అన్నాడు.[1] ప్రార్థన, పాటలు పాడడం అనేది ఆరాధనలో అల్పమైన సంగతులని, అవి ఆరాధనలో పరిచయం చేయడంకంటె అంత ప్రధానమైనవి కావని తోస్తుంది.

“పీఠికగా” చేయవలసినవని చెప్పబడేవి మనం *తీసివేయకూడదు;* ఆరాధనలో వాటి విలువను నొక్కి చెప్పడానికి గాను, మనం *వాటిని వెలుగులోకి తేవాలి.* ఫిలిప్పీ చెరలో లోపలికి త్రోయబడి బొండలో కాళ్లు బిగింపబడియు పౌలు, సీలలు దేవుని స్తుతించే గీతాలు పాడుతూ ప్రార్థించడంలో పీఠికవంటి ముందు కార్యక్రమాలు చేశారని నేను నమ్మాను (అపొస్తలుల కార్యములు 16:23–25). వారు ఆరాధిస్తున్నారు! గత పాఠంలో మనం చూచినట్టుగా, మానవులు ఆరాధించినప్పుడు దేవుడు తన శక్తిని ఆశ్చర్యకరమైన మార్గాల్లో ప్రత్యక్షపరచుతాడు.

## పాటలో ఆరాధించుట

స్తుతులు పాడుతూ దేవుని పూజించడం కనీసం నిర్గమకాండము 15కు వెళ్లుతుంది. ఐగుప్తు దాస్యంనుండి వారి విడుదలను పాటలో కొనియాడుతు మోషే ఇశ్రాయేలీయులందరిని నడిపించాడు. పాట అంతా, ఆయన మహాత్మ్యమును, శక్తిని, ఘనతను స్తుతిస్తుంది. పదాలకు రాగం (ట్యూన్) పెట్టితే వాటిని జ్ఞాపకం చేసికొనడం సులభంగా ఉంటుంది. జనుల జీవితంలోని ఒక ముఖ్యమైన సంఘటనను మననం చేయవలసి వచ్చినప్పుడు ప్రత్యేకించి ప్రాముఖ్యం పొందుతుంది. ఈ పాటలు కంఠస్థం చేయబడి తరతరాలకు అందించబడతాయి. తరువాత వచ్చే ప్రతి తరం కూడ దేవుని తన మహాత్మ్యమును బట్టి స్తుతించి కొనియాడతారు.

దేవుడు నీటిని దయచేసిన సంభవానికి జ్ఞాపకార్థంగా సంఖ్యాకాండము 21:17, 18లో క్లుప్తమైన పాట దాఖలు చేయబడింది. ఈసారి రాతిలోనుండి రాలేదు కాని బావిలోనుండి ఉబికాయి. కనాను రాజైన యాబీను వశమునుండి దేవుడు ఇశ్రాయేలును విడిపించినదానికి జ్ఞాపకార్థంగా దేవుని ఘనపరచ దెబొరా, బారాకుల పాటకు న్యాయాధిపతులు 5 సమర్పింపబడింది. అటు తరువాతి తరాలలో ఈ పాటలు ఎలా ఉపయోగించబడ్డాయో మనకు తెలియదు. కాని ఆయనను ఆరాధించే సాధనంగా దేవుని జనులు పాటలను ఉపయోగించినట్టు అవి స్థాపిస్తాయి. ఆరాధనలో పాటలు పాడడానికి రాజైన దావీదు నూతన ప్రాధాన్యతనిచ్చాడు. తరచుగా, రాగం కట్టి పాడే రూపంలో కీర్తనలు కూర్పు చేయబడ్డాయి. వాటిలో కొన్ని ప్రత్యేకించి దేవునికి స్తుతి పాడేవిగా ప్రస్తావించబడ్డాయి (కీర్తనలు 30:4; 95:1; 96:1, 4; 98:1; 147:7; 149:1). సమాజ మందిరపు ఆరాధనలోను, దేవాలయపు ఆరాధనలోను దావీదు కీర్తనలు ఉపయోగించబడేవి.

క్రైస్తవ్యం కూడ కీర్తనలు పాడే మతమైయుంది ప్రభురాత్రి భోజనాన్ని ఏర్పాటుచేసిన తరువాత, ప్రభువైన యేసును ఆయన శిష్యులును ఒక కీర్తన పాడారు (మత్తయి 26:30). వారి ఆరాధనా కూడికలలో ఆది సంఘము పాటలు పాడడాన్ని ఉపయోగించినట్టు కొరింథులోని క్రైస్తవులకు పౌలు యిచ్చిన ఆదేశంలో బయలుపడుతుంది (1 కొరింథీయులకు 14:15; 26 వ. చూడు). వారి గాఢమైన వేదననేగాని, అత్యున్నతమైన ఆనందాన్నేగాని, ఈ మధ్యగల అనేక ఉద్వేగాలను వ్యక్తపరచడానికి లోకంలోని ప్రతి సంస్కృతి పాటలు పాడడాన్ని ఉపయోగిస్తుంది. దేవునిపట్ల మన ప్రేమను, కృతజ్ఞతను, సంతోషమును, లేక పాపముకొరకైన పశ్చాత్తాపాన్ని సహితం పాటలు పాడడంలో వ్యక్తపరచినంతగా ఆరాధనలో మరి ఏ యితర కార్యంలో జరుగదు. పాటలు పాడడం ఆత్మను లేవనెత్తి సంఘమంతటికి క్షేమాభివృద్ధిని కలిగిస్తుంది. Hayford యిలా అన్నాడు, "పాట లేకుండ ఆరాధన సాధ్యమే, కాని దాని రమ్యతకును, దాని మృదుత్వానికిని, సన్నిహితత్వానికిని కూడ ఇంతగా ఏదియు సహాయపడదు."[2]

### పాడుటవలన మాత్రమే

నిస్సందేహంగా, ఆది సంఘం పాత నిబంధన హెబ్రీ ఆరాధన. ప్రత్యేకించి సమాజ

మందిర ఆరాధననుండి అధికంగా తెచ్చుకుంది. కీర్తనలు వారి పాటల్లో అధిక భాగాన్ని ఆక్రమిస్తాయి. ఏవి ఎలా ఉన్నా పాత నిబంధన ఆరాధనకు, ఆది సంఘం ఆరాధనకు నడుమ స్పష్టంగా కనపడే తేడా పాటలు పాడడమే. దేవాలయంలో పాటలు పాడడం అనేది అనేక విధములైన సంగీత వాయిద్యములతో కూడి ఉంటుంది మరియు నియమింపబడిన లేవీయుల గాయక బృందంచే చేయబడుతుంది (1 దినవృత్తాంతములు 15:16; 23:5; 25:6, 7). కీర్తనలు, అనేక సందర్భాలలో, వాయిద్యాలకు పిలుపునిస్తాయి (కీర్తనలు 33:2; 43:4; 49:4; 71:22; 92:3; 98:5; 147:7; 149:3; 150:3-5).

పాత నిబంధనలో, ఆరాధనయందు సంగీత వాయిద్యాల ప్రయోగాన్ని దేవుడు అంగీకరించియుండగా, ఆది క్రైస్తవులు వారి సంఘ కూడికల్లో వాటిని వాడలేదు. క్రొత్త నిబంధన సంఘ ఆరాధనలో వాయిద్య సంగీతం లేదనేది విదితమైయుంది. ఆది సంఘంలో వాయిద్యాలు వాయించిన సూచన ఏదైనా ఉందేమోయని చరిత్రకారులు శతాబ్దాలతరబడి పరిశోధించారు. ఎందుకు లేదో అనే సందేహం చరిత్రకారులను వెంటాడుతున్నా, ఆలాటి వాయిద్యాలు వాడబడలేదు అనడానికి మాత్రం ఏ సందేహం లేదు. Aubrey Johnson యిలా గుర్తించాడు: "ప్రతి వర్ణనకు సంబంధించిన వాయిద్యాలు శిష్యులకు అందుబాటులో ఉన్నాయి. అవి ఉపయోగించబడినట్టు చారిత్రక దాఖలాలున్నాయి, అయినా ఆది క్రైస్తవులు యాంత్రికమైన ఏ వాయిద్యం లేకుండగనే ప్రభువునకు స్తుతులు పాడారు, మార్పు అనేది ఉద్దేశపూర్వకమును ఉద్రేకమును కలిగించునదైయుంది."[4]

పాత నిబంధనలో ఆరాధనయందు దేవుడు ఒకదానికి అధికారమిచ్చాడంటే క్రొత్త నిబంధన సంఘ ఆరాధనలో దాని సంబంధం ఉండవలసిన అవసరం ఏ మాత్రమూ లేదు. దహనబలులు, ధూపం వేయడం, అనేక రకాలైన బలులకు కూడా ఆయన అధికారమిచ్చాడు; కాని క్రైస్తవులు వారి ఆరాధనలో ఆ ఆచారాలను కొనసాగించలేదు. ఆది సంఘపు ఆరాధనను పునరుద్ధరించాలనే ఆవశ్యకత నేటి అనేక మత నాయకులకు లేదని తలంచడం సరియే. ఆది సంఘం ఏమి జరిగించిందో కనుగొని దాన్ని అనుకరించడం నిజంగా కోరదగినదైయుంటుంది. "బహిరంగ ఆరాధనలలో వారు జరిగించిన విధంగా ఎందుకు చేసి ఉంటారో" మనం అడగడం సబబుగా ఉంటుందా? మొట్ట మొదటి స్థానిక సంఘాలు నడిపింపబడడానికి క్రొత్త నిబంధన వ్రాయబడియుండ లేదు; వారికి అందుబాటులో లేఖనాలు పాత నిబంధనకు సంబంధించినవే. అయినా, ఆరాధనకు యేసు ఒక నూతన (యుగాన్ని) శకాన్ని ప్రారంభించినట్టు వారు గ్రహించారు (యోహాను 4:23, 24). యెరూషలేములో ఉండిన భౌతికమైన దేవాలయంలో దేవుడు యికనెన్నడు వసింపడన్న సంగతి వారు ఎరుగుదురు (1 కొరింథీయులకు 6:19, 20). మొట్టమొదటి క్రైస్తవ కూడికలలో కొంత పాత నిబంధన, మరియు సమాజ మందిరపు పారంపర్యాలను తీసికొన్నారు. అయినా వారు తమ ఆదేశాలను ఆరాధనకొరకు అపొస్తలులనుండి పొందారనే తీర్మానాన్ని మనం చేయక తప్పదు. ఆత్మ ప్రేరేపితులైన ఆ దైవజనులు తమ వర్తమానాన్ని పరిశుద్ధాత్మనుండి పొందారు. అది అద్భుతములు చేయడంవలన రుజువైయుంది.

మొదటి శతాబ్దపు క్రైస్తవులను గూర్చి మనం ఎరిగిన ఒక వాస్తవమేమంటే, కార్యాలను వారు దేవుని విధానంలో జరిగించడానికి తమ్మును అప్పగించుకున్నారు (అపొస్తలుల కార్యములు 2:42; 4:19, 20; 5:29). వారు చేసింది ఎందుకు అలాగు చేశారంటే, దేవుని యొద్దనుండి వచ్చిన అపొస్తలుల ఉపదేశం (బోధ) అనుసరించారు (మత్తయి 16:17బి; 1 కొరింథీయులకు 2:9–11). ఆది క్రైస్తవులకు ఎవరు ఉపదేశించారో అదే ఆత్మ క్రొత్త నిబంధనను వ్రాయించాడు. ఆరాధన యొక్క నిజమైన ఉద్దేశం అపొస్తలులకు తెలుసు. దేవుని ఆనందింపజేసే ఆరాధనకొరకు వారి బోధ జనులను (ఎక్విప్ చేస్తుంది) సంసిద్ధం చేసింది. ఆరాధనలో యాంత్రిక సంగీతాన్ని ఉపయోగించమని దేవుడు కోరుకున్నట్టయితే, అపొస్తలులకు ఆయన ఆజ్ఞ యిచ్చి యుండేవాడే – కాని ఆయన అలా యివ్వలేదు. ఇంతకు ఆరాధన అంటే నిజంగా ఏమైయుందో, ఆరాధన ఏమి సాధించాలని దేవుడు కోరుకున్నాడో, ఆ విధానానికి సంగీత వాయిద్యాలు తోడ్పడవు. వాస్తవానికి, వాయిద్యాలు ఆరాధన దృష్టిని దేవుని మీదనుండి పాటవైపుకు నిజంగానే మరలించవచ్చు. Everett Fergusonతో నేను ఏకీభవిస్తాను:

> క్రైస్తవ ఆరాధన యొక్క ఆత్మసంబంధమైన స్వభావంతో వాయిద్య సంగీతము అర్పించడం పొందికగా ఉంటుందా అనేది నిజమైన ప్రశ్నయైయుంది. యాంత్రిక కార్యంగా, వాయిద్య సంగీతాన్ని ఉత్పత్తి (ప్రొడ్యూస్) చేయడం, ఆత్మసంబంధమైన ఆరాధనను సమర్పించడానికి అంటే, ఆత్మసంబంధమైన మానవ స్వభావంనుండి ఏది వస్తుందో దానికిని వ్యత్యాసముంది. వారి ఆలోచనను నడిపించడానికి యిక్కడ క్రైస్తవులు అంతఃకరణములేని వాయిద్యాలను రానియ్యకూడదు, కాని ఆరాధనా స్వభావాన్ని గూర్చిన క్రొత్త నిబంధన ప్రతిపాదనలనుండి ఆవిర్భవించే (వచ్చే) వాటి ఆరాధన యొక్క (థియోలజీని) దైవతత్వ శాస్త్రమును రానియ్యాలి.[5]

ఆరాధనాపూరితమైన గానము మన ఆత్మను మనస్సును కూడ ఆక్రమించుకోవాలి (1 కొరింథీయులకు 14:15). ప్రత్యేకించి ఆరాధన కూడికలనే మనస్సులో ఉంచుకొని ఈ క్రింది లేఖనాలు వ్రాయబడినవో లేదో సందర్భం తేటపరచకపోయినా, క్రైస్తవ గానము యొక్క ఉద్దేశాన్ని గూర్చి ఈ లేఖన భాగాలు చెప్పేది ఏమో దానికి, సంఘ కూడికతో చేర్చ విశాలమైన వర్తింపు ఉంది.

> మరియు మద్యముతో మత్తులైయుండకుడి, దానిలో దుర్వ్యాపారము కలదు; అయితే **ఆత్మ** పూర్ణులైయుండుడి. ఒకనినొకడు కీర్తనలతోను సంగీతములతోను ఆత్మసంబంధమైన పాటలతోను హెచ్చరించుచు, మీ హృదయములలో ప్రభువునుగూర్చి పాడుచు కీర్తించుచు (ఎఫెసీయులకు 5:18, 19).

> సంగీతములతోను కీర్తనలతోను ఆత్మసంబంధమైన పద్యములతోను ఒకనికి ఒకడు బోధించుచు, బుద్ధి చెప్పుచు కృపా సహితముగా మీ హృదయములలో దేవునిగూర్చి గానము చేయుచు, సమస్తవిధములైన జ్ఞానముతో క్రీస్తు వాక్యము మీలో సమృద్ధిగా నివసింపనియ్యుడి (కొలొస్సయులకు 3:16).

క్రైస్తవ గానము దేవునిపట్ల గల హృదయ వాంఛను వ్యక్తపరచునదైయున్నట్టు ఈ రెండు లేఖన భాగాలు బయలుపరచుతున్నాయి. గానము మనలో ఉన్న ఆత్మను ప్రత్యక్షపరచునదై కూడా ఉండాలి. పాటలు పాడునప్పుడు, వాయిద్యాలు వాయించుతుంటే వ్యక్తిగతమైన సంతృప్తి కలుగవచ్చు ఎందుకంటె అది శరీరానికి యింపుగా ఉంటుంది, కాని ఆరాధనా ఉద్దేశం అది కాదే. పాడుటలో నిర్దేశించిన ఉద్దేశాలు ఉపదేశించడం, బుద్ధి చెప్పడం. సంగీత వాయిద్యాలు ఈ పని చేయలేవు.

చివరిగా, దేవుని ఉద్దేశాలను నెరవేర్చడానికి ఈ లేఖన భాగాలు మూడు రకాలైన పాటలను ప్రస్తావించాయి. "కీర్తనలు" అనే పదం పాత నిబంధన కీర్తనలను పాడడాన్ని గూర్చి సూచిస్తుంది. "సంగీతములు" అంటే దేవునికి లేక ప్రభువునకు స్తుతి, పూజను చేసే పాటలు.[6] "ఆత్మసంబంధమైన పాటలు" అంటే ఆత్మసంబంధమైన సందేశాన్ని వ్యక్తపరచునట్టి పాటలు – సాధారణంగా సంఘ సభ్యులచే వ్రాయబడిన పాటలు. Hayford ప్రకారం, ఆది సంఘానికి యివి బహు విశేషమైనవి ఎందుకంటె అవి ఆత్మచే నడిపింపబడిన జనులచే వ్రాయబడ్డాయి.[7] ప్రతి రకమైన పాటల్లో కూడ, వినసొంపు గాక, అందులోని మాటలు దాని ఉద్దేశాన్ని నెరవేర్చునవైయున్నాయి. స్వర మాధుర్యము పదాలను గుర్తుంచుకొనడానికి పనికి వస్తుంది, కాని దేవునికిని మరియు మనలో ఒకరికొకరికిని సందేశం అందించబడేది మాటలచేతనే! వాయిద్యముల స్వర మాధుర్యం సందేశాన్ని తెలియజేయదు. పదాలను గుర్తుపెట్టుకునేలా సహాయపడదు. హోషేయ ఇశ్రాయేలును దేవునివైపుకు తిరిగి రమ్మని పిలిచి, వారిని యిలా కోరాడు, "మాటలు సిద్ధపరచుకొని యెహోవా యొద్దకు తిరుగుడి. … నీకు మా పెదవుల నర్పించుచున్నాము …" (హోషేయ 14:2). దేవుడు మన జిహ్వాఫలమును కోరుతున్నాడు!

క్రొత్త నిబంధన సంఘం అభ్యసించింది గాత్ర సంగీతమేయని చరిత్ర స్థిరపరచుతుంది. "A cappella" అనేది లాటిన్ పదంనుండి తీయబడింది. దానికి అర్థం "ఈ పద్ధతిలో" మరియు *cappella* అంటే "chapel." ఈ విధంగా అసలు "ప్రకారం," లేదా ఈ విధానంలో, ఒక పెద్ద భవనంలో ప్రార్థనా గది. ఏదియు వెంబడింపని గానం చేయడానికి ఈ పదం ఉపయోగింపబడింది. లేక అసలైన సంఘం యొక్క సంగీతం వాయిద్యాలు లేకుండునదై ఉండాలి.

## స్థానిక సంఘముచే గానం

ఆది సంఘం వాయిద్యాలు వాయించకుండడం మాత్రమే కాదు, ఆ క్రైస్తవులు లేవీ యాజకుల బృంద గానాన్ని కూడ నిలిపివేశారు. పై పేర్కొనబడిన ప్రతి లేఖనంలో చెప్పబడిన సంగతులలో పాటలు పాడుటయందు స్థానిక సంఘమంతయు పాలుపంచు కున్నట్టు గుప్తమైయుంది. పాటలు పాడడం ఆరాధనను వ్యక్తపరచే విధానాల్లో ఒకటి, అందులో స్థానిక సంఘమంతయు సమానంగా పాల్గొనగలదు. సంఘ కూడిక ఒకనిచే ప్రార్థనలో నడిపించబడుతుంది. ఒక వ్యక్తి ప్రసంగిస్తాడు. సాధారణంగా ఒక వ్యక్తి లేఖనం చదువుతాడు, తక్కినవారు దాన్ని వెంబడిస్తారు. "పాట యొక్క సార్వత్రికత సాధారణ మైనదిగా లేక అల్పమైన అనుభవముగా దాన్ని చేసే అవకాశముండగా, అదే సార్వత్రికత

ఆరాధనలో మరి యితర విధానం ద్వారా రాలేనిదాన్ని పాడే స్థానిక సంఘం మధ్య సహవాసాన్ని సాధ్యం చేస్తుంది."[8] కూడిక అంతటిని ఏకం చేసి క్షేమాభివృద్ధిని యిచ్చిపుచ్చుకొనడానికి పాడడం ఉపయోగపడుతుంది.

సంఘపు సంగీతాన్ని "కచ్చేరిగా" చేసే సమస్య విషయమై చూపిన Andy T. Ritchie అక్కర సమర్థనీయం.[9] సంగీత వృత్తి చేసేవారితో కచ్చేరిని సంఘ కూడిక యొక్క సంతోషం కొరకు నిర్వహించడం – ఆరాధన దేనికొరకు రూపించబడిందో దానికి వ్యతిరేకమై ఉంటుంది. ప్రజలవైపుకు దృష్టిని లాగే ఏ కార్యకలాపమైనా, లేక వారి కార్యమైనా, ఆరాధనా ఆధిక్యతను దుర్వినియోగం చేసేదైయుంటుంది. ఆరాధన దేవునివైపుకు దృష్టిని మళ్లించేదైయుంటుంది. ఆరాధన ప్రజలకొరకు. ఆరాధనా విధానంలో ప్రతి సభ్యుడు చురుకుగా పాల్గొనాలి.

## ప్రార్థన ద్వారా ఆరాధించడం

ఆరాధనకు పీఠికగా ప్రార్థనను ఎన్నడూ తలంచకూడదు. ఒంటరిగా గాని, లేక బహిరంగ సంఘ కూడికలో గాని ప్రార్థన అనేది దేవునితో మాట్లాడుకొనడానికి బహుగా సన్నిహితమైన మార్గాల్లో ఒకటి. ఆది సంఘము ప్రార్థించు సంఘమైయుండేది. ఆది క్రైస్తవులు పలు ప్రార్థనలను గూర్చిన బోధను క్రొత్త నిబంధన కలిగియుంది. దేవుడు తన ప్రజలకు, మరెవ్వరికే యివ్వని బహు శక్తివంతమైన ప్రార్థన అనే పరికరాన్ని యిచ్చాడు. "నీతిమంతుని విజ్ఞాపన మనఃపూర్వకమైనదై బహు బలముగలదైయుండును" (యాకోబు 5:16బి).

ప్రార్థనకు బహు స్వల్పమైన నిర్వచనం – "దేవునితో మాట్లాడుట" అయితే అది దేవునితో ఒక విధమైన మాట్లాడుటయైయుంది. పూర్తి భావంలో, ప్రార్థన దేవునితో *అన్యోన్య సంబంధం.* కింగ్ జేమ్స్ తర్జుమాలో, ఆదికాండము 18లో అబ్రాహాము దేవునితో మాటలాడినది "communing" అని పిలువబడింది (ఆదికాండము 18:33). సీనాయి పర్వతం మీద దేవుడు మోషేతో మాటలాడిన దానిని అలాగే "communing" అని సూచించాడు (నిర్గమకాండము 31:18; KJV). యేసు ఒంటరిగా కొండకు వెళ్లి దేవునికి ప్రార్థించుటయందు కొన్నిసార్లయితే రాత్రి గడిపేవారు (మత్తయి 14:23; మార్కు 6:46; లూకా 6:12).

దేవుణ్ణి ఏదో యొకటి అడగడానికి ప్రార్థన ఒక మార్గంగా మాత్రమే ప్రజలు తరచుగా తలంచుతారు. ఇది అదే కాని, అంతకంటె ఎక్కువైనది. యేసు ప్రార్థించుచుండగా చూచి, "ప్రభువా, యోహాను తన శిష్యులకు నేర్పినట్టుగా మాకును ప్రార్థనచేయ నేర్పుమని" తన శిష్యులలో ఒకడు ఆయననడిగాడు (లూకా 11:1బి). దానికి జవాబుగా తమ సొంత ప్రార్థనలను రూపొందించుకునేలా ఒక మాదిరి ప్రార్థనను యేసు వారికిచ్చారు. (మత్తయి 6:9–13 కూడ చూడు.) దేవుని నామమునకు స్తుతి ఘనత కలుగుటతో ఆరంభించాడు: "నీ నామము పరిశుద్ధపరచబడును గాక." దేవునిపట్ల భక్తి మర్యాదలను నొక్కి చెప్పాడు. Homer Hailey యిలా అన్నాడు:

ఆయన ఏమైయున్నాడో దానికంతటికి దేవుని నామము నిలిచియుంది – ఆయన ఉనికి, దేవత్వం, శక్తి, ఘనత, మహిమ. ఆయన నామమును అత్యంత భయభక్తితో ఎవడు ఎత్తిపడతాడు, ఆయన తన గుణలక్షణములన్నిటిలో అత్యున్నతుడు, సంపూర్ణుడు అని ఆయనను గుర్తించి ఎరగాలి.[10]

లేఖనాల్లో దాఖలు చేయబడిన అనేక గొప్ప ప్రార్థనలు ఈ మాదిరిని అనుసరించుతాయి. నెహెమ్యా దేవుని యిలా సంబోధించాడు: "... భయంకరుడవైన గొప్ప దేవా, నిన్ను ప్రేమించి నీ ఆజ్ఞలను అనుసరించి నడుచువారిని కటాక్షించి వారితో నిబంధనను స్థిరపరచువాడా" (నెహెమ్యా 1:5). ఎజ్రా యొక్క గొప్ప ప్రార్థన (ఎజ్రా 9:6–15) దేవుని కృపను (8 వ.), విశ్వాస్యతను (9, 13 వచనాలు), నీతిని (15 వ.) గుర్తిస్తుంది. ఎజ్రా, నెహెమ్యాల ప్రార్థనలు (పాపములు) ఒప్పుకొనడంతోను, యితరుల కొరకైన విజ్ఞాపనలతోను కూడి ఉన్నాయి. తన కొరకు నెహెమ్యా ఒకే ఒక్క విషయాన్ని అడిగాడు: అతడు రాజును సమీపించినప్పుడు రాజు తనయెడల కనికరము చూపునట్లు దయచేయ మన్నాడు (నెహెమ్యా 1:11).

ఎఫెసీయులకు 3:14–21లోని పౌలు ప్రార్థనలో, దేవుని శక్తిని మహాత్మ్యమును గుర్తించాడు (20, 21 వచనాలు). ఎఫెసీయులకు ఆత్మసంబంధమైన బలము, ప్రేమ, గ్రహింపు గలిగి దేవునితో నింపబడాలని అపొస్తలుడు ప్రార్థించాడు. ఏదో యొకదాన్ని అడగడం కంటె ప్రార్థన మించినదైయుంటుంది. "స్తుతిని, విన్నపాలను, పశ్చాత్తాపాన్ని దేవునికి వ్యక్తపరచాలనే మనో వాంఛ ఆరాధించే కార్యంనుండి ఉద్భవించుతుంది" అని ప్రార్థనను Jimmy Jividen వర్ణించాడు.[11] అతడిలా వివరించాడు,

దేవుని స్తుతించుటకును, మనకొరకును, యితరులకొరకును విన్నపం చేయడానికిని దృష్టి నిలుపబడుతుంది. మన తల వెంట్రుకలన్నియు లెక్కించగల, రాలిపోయే ప్రతి పిచ్చుకను గుర్తించగల ఆయన ఎదుట మనం భక్తితో కూడిన భయముతో నిలుస్తాం. ఆ దేవుడు మన ప్రార్థనలు విని జవాబులిస్తాడు.[12]

దేవునిని మనం అడిగే కొన్ని దీవెనలలో ఆయన శక్తిని మనం గుర్తిస్తాం, ఎందుకంటె ఆయన శక్తి వాటిపై లేకపోతే అవి అసాధ్యమైయుంటాయి. ప్రార్థనపై యెహోషువ గ్రంథంలో ఒక కదిలించే ప్రతిపాదన ఉంది. వారి శత్రువులను ఓడించే కార్యక్రమం ముగిసేవరకు కావలసిన పగటి వెలుగు ఉండునట్లు అతడు దేవుని వేడుకున్నాడు. దేవుడు ఆలకించి యెహోషువ ప్రార్థనకు బదులిచ్చాడు. ఆ సందర్భంలో వచనం యిలా అంది, "యెహోవా ఒక నరుని మనవి వినిన ఆ దినమువంటి దినము దానికి ముందేగాని దానికి తరువాతనేగాని యుండలేదు" (యెహోషువ 10:14).

నీతిమంతులకు మాత్రమే లభ్యమయ్యే శక్తిని ప్రార్థన యిస్తుంది. ప్రార్థించడం ఆరాధనయే. సర్వాధికారంతో కూడిన ఆయన శక్తిని గుర్తించి సర్వశక్తునికి విన్నపం చేసికొనే కార్యమే ప్రార్థన. "ఆయనను బట్టి మనకు కలిగిన ధైర్యమేమనగా, ఆయన చిత్తానుసారముగా మనమేది అడిగినను ఆయన మన మనవి ఆలకించుననునదియే" (1 యోహాను 5:14).

ప్రతి విషయాన్ని గూర్చి ప్రార్థించవలెనని మనం బోధింపబడ్డాం (ఫిలిప్పీయులకు 4:6). అవసరతలో ఉన్నవారి నిమిత్తము ప్రార్థన కృతజ్ఞత స్తుతి లేక విజ్ఞాపనము చేయునదిగా వ్యక్తపరచవచ్చు (1 తిమోతి 2:1, 2). ప్రార్థన పాపక్షమాపణ కొరకైయుండవచ్చు లేదా శారీరకంగాను లేక ఆత్మసంబంధంగాను రోగులైనవారి కొరకు ప్రార్థన చేయవచ్చు (యాకోబు 5:13, 14, 16; 1 యోహాను 5:16). మన ప్రార్థనలు బహు లోతైనవై వాటిని వ్యక్తపరచడానికి మాటలు చాలనప్పుడు, మన హృదయ వాంఛలను పరిశుద్ధాత్మ దేవునికి తెలియజేస్తాడు.

> అటువలె **ఆత్మయు** మన బలహీనతను చూచి సహాయము చేయుచున్నాడు. ఏలయనగా మనము యుక్తముగా ఏలాగు ప్రార్థన చేయవలెనో మనకు తెలియదు గాని, ఉచ్చరింప శక్యము కాని మూలుగులతో ఆ **ఆత్మ** తానే మన పక్షముగా విజ్ఞాపనము చేయుచున్నాడు. మరియు హృదయములను పరిశోధించువాడు **ఆత్మ**యొక్క మనస్సు ఏదో యెరుగును; ఏలయనగా ఆయన దేవుని చిత్తప్రకారము పరిశుద్ధులకొరకు విజ్ఞాపనము చేయుచున్నాడు (రోమా 8:26, 27).

## ముగింపు

సంభ్రమపూర్వకమైన ఆయన గొప్ప సముఖానికి రావడానికి ప్రార్థన, స్తుతి అనే మార్గాలను మనకు ప్రసాదించి, మన ఆరాధనను దేవుడు ఎంతగానో కోరుతున్నాడు. దేవుని సముఖానికి మనలను రానివ్వడం అనేదే తగ్గించుకునేలా చేసే తలంపైయుంది. మనం అనుమతింపబడడం మాత్రమే కాదు; ఆరాధనలో ఆయన సింహాసనాన్ని సమీపించేలా ఆహ్వానించబడ్డాం కూడా. స్తుతిని, కృతజ్ఞతలను వ్యక్తపరచడానికి గాను దేవుడు మనకొరకు చిత్రించిన రెండు మార్గాలు: పాటలు పాడుట, ప్రార్థించుట – అనేవి. పాటలు కూడ ప్రార్థనాపూర్వకమైనవై ఉండవచ్చు. మన పాటల పుస్తకంలో అనేక పాటలు ప్రార్థనా పాటలే. పాట పాడడం, ప్రార్థన చేయడం అనేవి ఆరాధనకు పీఠిక కావుకాని, ఆ రెండును ఆరాధనగా ఉండునట్లు దేవుడు చిత్రించాడు. ప్రార్థన ఆరాధన యొక్క హృదయ స్పందనయైయున్నట్టు James P. Gills తెలిపాడు.[13]

ఈ ఆరాధన రూపాలు కేవలం బహిరంగ సంఘ కూడికలోని ప్రార్థనలు పాటలకు మాత్రమే పరిమితం కాదు. "ఎడతెగక ప్రార్థన చేయుమని" మనం బోధింపబడ్డాం (1 థెస్సలొనీకయులకు 5:17). అదేవిధంగా, ఆత్మసంబంధమైన పాటలు మన హృదయాల్లోను, పెదవులమీదను ఉంచుకుంటునే జీవితమంతటిగుండా మనం వెళ్లవలసి ఉంటుంది. అవి మనలను దేవునికి సమీపంగాను సాతానును క్షేమకరమైన దూరంలోను నిలుపుతాయి. "మీరు శోధనలో ప్రవేశించకుండునట్లు మెలకువగా ఉండి ప్రార్థనచేయుడి; ఆత్మ సిద్ధమే గాని శరీరము బలహీనము" (మత్తయి 26:41).

సూచనలు

[1]Robert E. Webber, *Worship Is a Verb: Eight Principles for Transforming Worship* (Peabody, Mass.: Hendrickson Publishers, 1999), 43. [2]Jack Hayford, *Worship His Majesty* (Dallas: Word Publishing, 1987), 144. [3]Ibid., 147. [4]Aubrey Johnson, *Music Matters in the Lord's Church* (Nashville: 20th Century Christian, 1995), 31. [5]Everett Ferguson, *A Cappella Music in the Public Worship of the Church* (Abilene, Tex.: Biblical Research Press, 1972), 88. [6]Hayford, 149. [7]Ibid., 150. [8]Andy T. Ritchie Jr., *Thou Shalt Worship the Lord Thy God* (Austin, Tex.: Firm Foundation Publishing House, 1969), 114. [9]Ibid., 113. [10]Homer Hailey, *Prayer and Providence* (Louisville, Ky.: Religious Supply, 1993), 18.

[11]Jimmy Jividen, *More Than a Feeling: Worship That Pleases God* (Nashville: Gospel Advocate Co., 1999), 51. [12]Ibid. [13]James P. Gills, *A Heart Aflame: The Dynamics of Worship* (Tarpon Springs, Fla.: n.d.), 79.